**Singers:** SP. Balasubramanyam **Music Director:** Illayaraja

---

ఆ కనులలో కలల నా చెలీ ఆలాపనకు ఆది మంత్రమై
గొంతులోన గుండె పిలుపులా సంధ్యలోన అందె మెరుపులా ||2||
ఆ కనులలో కలల నా చెలీ ఆలాపనకు ఆది మంత్రమై

నిదురించు వేళ హృదయాంచలాన అలగా పొంగెను నీ భంగిమ అది రూపొందిన స్వర మధురిమ
ఆ రాచ నడకా రాయంచ కెరుకా ||2||
ప్రతి అడుగూ శృతిమయమై కణకణమున రసధునులను మీటిన
|| ఆ కనులలో ||

నీ రాకతోనే ఈ లోయ లోనే అణువులు మెరిసెను మణి రాసులై మబ్బులు తేలెను పలు వన్నెలై
ఆ వన్నెలన్నీ ఆ చిన్నెలన్నీ ||2||
ఆకృతులై సంగతులై అణువణువున పులకలు ఒలికించిన
|| ఆ కనులలో ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy